quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 224 | సోమవారం, మే 06 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## కేంద్రంలోనూ కాంగ్రెస్

# ప్రజాస్వామ్య పాలన

**- బీజేపీ లక్ష్యం అదేనంటూ రాహుల్ ఫైర్**

**- అధికారంలోకి వస్తే రిజర్వేషన్‌లో 50 శాతం లిమిట్ తీసేస్తాం: రాహుల్ గాంధీ**

**నిర్మల్ క్విక్ టుడే:** బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని, రిజర్వేషన్లు రద్దు చేస్తారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలోని నిర్మల్‌లో కాంగ్రెస్ నిర్వహించిన జనజాతర సభకు రాహుల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీఎం రేవంత్ సహా మంత్రులు, కాంగ్రెస్ నేతలు కూడా ఈ సభలో పాల్గొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను ఇచ్చామని, వాటిని పూర్తిగా అమలు చేస్తున్నామని రాహుల్ తెలిపారు. పేదల హక్కులను హరించి, పెద్దలకు ప్రయోజనం చేకూర్చడమే బీజేపీ లక్ష్యమని ఆరోపించారు. ప్రస్తుత ఎన్నికలు రెండు సమూహాల మధ్య జరుగుతున్నాయన్న రాహుల్ గాంధీ.. ఒకవైపు రాజ్యాంగాన్ని రక్షించే కాంగ్రెస్ ఉంటే, మరోవైపు భారత రాజ్యాంగాన్ని మార్చే సమూహం ఉందని చెప్పుకొచ్చారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని, రిజర్వేషన్లు రద్దు చేస్తారని రాహుల్ గాంధీ ఆరోపించారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఉంది ప్రజల పక్షాన ఆలోచిస్తుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రతి గ్రాడ్యుయేట్‌కు ఉద్యోగం ఇస్తామని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఏడాదిపాటు నైపుణ్య శిక్షణ ఇస్తామన్నారు.



ఆదివాసీల భూ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఆశా, అంగన్వాడీ కార్యకర్తల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్నారు రాహుల్ గాంధీ. చేతిలో ఘోర పరాజయం చూసిన తెలంగాణలో 6 గ్యారంటీలను అమలు చేస్తున్నామని రాహుల్ గాంధీ తెలిపారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు రూ.2500 బ్యాంక్ ఖాతాలో వేస్తామన్నారు. ఆరోగ్య భద్రత రూ.10 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని రాహుల్ హామీ ఇచ్చారు. పేదలకు రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నామని వివరించారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిందని.. దేశంలోనూ వస్తుందని రాహుల్ ధీమా వ్యక్తం చేశారు.





## కేటీఆర్.. చీర కట్టుకుని

# బస్సు ఎక్కు...

## రేవంత్ సెటైర్లు

**మహబూబ్‌నగర్ క్విక్ టుడే:** అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారంటీలు అమలు చేసిందన్నారు తెలంగాణ సీఎం, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. మహబూబ్ నగర్‌లో నిర్వహించిన జన జాతర సభలో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దించాలని కుట్ర చేస్తున్నారన్నారని బీజేపీ, బీఆర్ఎస్‌లపై మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్?ను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ ఒకటయ్యాయని రేవంత్ ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సెమీఫైనల్స్‌లో కేసీఆర్‌ను ఓడించామని.. మే 13న జరిగే ఫైనల్స్‌లో బీజేపీని ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని కేటీఆర్ అంటున్నారని.. కేటీఆర్ చీరకట్టుకుని ఆర్టీసీ బస్సు ఎక్కితే హామీలు అమలు గురించి తెలుస్తుందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కారు రిపేర్‌కు వెళ్లిందని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని.. కానీ, షెడ్డుకు వెళ్లిన కారును జుమ్మెరాత్ బజార్?లో తూకానికి అమ్మాల్సిందేనని రేవంత్ రెడ్డి చురకలంటించారు.

మహబూబ్‌నగర్, నల్గొండలో కాంగ్రెస్ జెండా ఎగురువేస్తామని స్పష్టం చేశారు. పాలమూరు-రంగారెడ్డి పూర్తి చేసేందుకు ప్రజలంతా కాంగ్రెస్‌కు అండగా నిలబడాలని ప్రజలను కోరారు. డీకే అరుణను జడ్పీటీసీ, ఎమ్మెల్యే, మంత్రిని చేసింది కాంగ్రెస్సేనని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. డీకే అరుణ కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకుని వేల కోట్లు సంపాదించారని ఆరోపించారు. కేటీఆర్ రైతు భరోసా నిధులు ఇవ్వడం లేదంటున్నారని.. జోగులాంబ సాక్షిగా మే 9 లోపు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో వేస్తామని రేవంత్ చెప్పారు. అదేవిధంగా హరీశ్ రావు రైతులకు రుణమాఫీ చేయలేదని అంటున్నారని.. రాబోయే పంద్రాగస్టు లోపల రూ.2లక్షల రుణమాఫీ చేసి చూపిస్తామని రేవంత్ స్పష్టం చేశారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కాపాడేది బీజేపీనే

# రేవంత్‌లా ఏడవనంటూ అమిత్ షా కౌంటర్

**హైదరాబాద్ క్విక్ టుడే:** రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ తమపై కాంగ్రెస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా. ఆదివారంనాడు తెలంగాణ రాష్ట్రంలోని కాగజ్‌నగర్ తోపాటు సికింద్రాబాద్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. తన మాటలు వక్రీకరించి ఫేక్ వీడియో సృష్టించారని విమర్శించారు. ఫేక్ వీడియో వ్యవహారంలో పోలీసులు నోటీసులిచ్చారంటూ రేవంత్ రెడ్డి ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు. తనపై రేవంత్ రెడ్డి కేసులు పెట్టారని.. అయితే, తాను రేవంత్‌లా ఏడవనని.. కోర్టును ఆశ్రయిస్తానని అమిత్ షా కౌంటర్ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను బీజేపీ కాపాడుతుందని అమిత్ షా స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్ అవినీతి చేసేదని.. ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తోందని.. ఆర్ఆర్ అంటే



రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ట్యాక్స్ అని వ్యాఖ్యానించారు. రేవంత్ తెలంగాణను కాంగ్రెస్ కు ఏటీఎంలా మార్చారన్నారు. తెలంగాణలో పసుపు రైతుల కోసం బోర్డు ఏర్పాటు చేశామన్నారు. ముస్లిం రిజర్వేషన్లు రాజ్యాంగ వ్యతిరేకమని అమిత్ షా అన్నారు. మత ప్రాదికన రిజర్వేషన్లు ఇవ్వకూడదని రాజ్యాంగం చెప్పిందన్నారు. ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని కేంద్రమంత్రి ఆరోపించారు. కేంద్రంలో మరోసారి మోడీ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే సార్వత్రిక ఎన్నికల్లో రెండు విడతల పోలింగ్ ముగిసిందని.. తొలి రెండు విడతల్లో బీజేపీ సెంచరీ కొడుతుందన్నారు. తెలంగాణలో కొన్నేళ్లుగా బీజేపీకి ఓట్ల శాతం పెరుగుతోందన్నారు. ఈసారి తెలంగాణ రాష్ట్రంలో పదికిపైగా ఎంపీ స్థానాల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఈ రాష్ట్రం మీది..

# భవిష్యత్తు మీది..

## - బీఆర్ఎస్ అధినేత కేసీఆర్




**జగిత్యాల క్విక్ టుడే:** ఈ రాష్ట్రం మీది.. భవిష్యత్తు మీది.. ఆలోచించి ఓటు వేయాలి తప్ప ఆగమాగం వేయవద్దని యువ సోదరులకు బీఆర్ఎస్ అధినేత సూచించారు. గుడ్డిగా ఓటు వేయడం కాదు.. ఎవరు గెలిస్తే మంచిదని ఆలోచన చేయాలని హితవు పలికారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాలలో కేసీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. మోదీది గ్యాస్ పురాణమే తప్ప ఎవరికీ ఏం చేయడని అన్నారు. మనకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ ఎంపీలే ఉండాలని తెలిపారు. బీఆర్ఎస్ బిడ్డలు అయితేనే పేగులు తెగే దాకా కొట్లాడతరు తప్ప.. ఎవరూ కొట్లాడరని స్పష్టం చేశారు. బీజేపీకి, కాంగ్రెస్‌కే పోటీ ఉంది.. బీఆర్ఎస్‌కు ఎంపీలు ఎందుకు అని కొందరు మాట్లాడుతున్నారని కేసీఆర్ గుర్తు చేశారు. బీజేపీకి నలుగురు ఎంపీలు గెలిచి.. నాలుగు రూపాయలు అయినా తెచ్చిండ్రా.. ఏమైనా అభివృద్ధి చేసిండ్రా అని ప్రశ్నించారు. వీళ్లకు ఎందుకు ఓటేయ్యాలని అడిగారు. మోదీ చెప్పింది జరగదు.. ఎంపీ గెలిచి ఏం చేయరని అన్నారు. రాష్ట్రంలో ఒక కేంద్ర మంత్రి ఉంటే ఐదు రూపాయల అభివృద్ధి జరగదని అన్నారు. మోదీ ప్రభుత్వం అన్నీ ఝూటా వాగ్దానాలు అని విమర్శించారు. మోదీ ప్రభుత్వం సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ అని నినాదమిచ్చిందని.. ఏమైనా జరిగిందా అని కేసీఆర్ ప్రశ్నించారు. ఏం కాలేదు కానీ సబ్ కా సత్యనాశ్ అయ్యిందని విమర్శించారు. మొత్తం మందిని మోదీ ముంచేశాడని ఆరోపించారు. మోదీది గ్యాస్ పురాణమే తప్ప.. ఈ దేశంలో ఎవరికీ ఏం చేయలేదు.. చేయడు కూడా అని అన్నారు. అందుకే ప్రజలు ఆలోచన చేయాలని సూచించారు. ఆనాడు వరద కాల్వను రిజర్వాయర్ చేసుకుంటే.. 10 నెలల పాటు కాకతీయ కాల్వ నడిస్తే.. బ్రహ్మాండంగా వడ్లు పండినయని అన్నారు.

# ఐదురోజులు వానలే..!



**హైదరాబాద్ క్విక్ టుడే:** రాగల ఐదురోజులో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. మరో వైపు పలు జిల్లాల్లో వడగాలులు కొనసాగే అవకాశాలున్నాయని పేర్కొంది. దాంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

## కొండగట్టు దగ్గర దాబాలో

# ఛాయ్ తాగిన కేసీఆర్..




**కొండగట్టు క్విక్ టుడే:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్రకు జనాల నుంచి విశేష స్పందన లభిస్తోంది. కేసీఆర్ బస్సు యాత్రలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు పోటెత్తుతున్నారు. బస్సు యాత్ర వెనుక కదలివస్తున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ ఉదయం వీణవంకలో రోడ్ షో నిర్వహించిన అనంతరం ఆయన జగిత్యాల జిల్లాకు బయల్దేరారు. దారి మధ్యలో కొండగట్టు వద్ద రోడ్డు పక్కన ఉన్న ఓ దాబా వద్ద ఆగి అక్కడ సమోసా తిని ఛాయ్ తాగారు. ఈ సందర్భంగా తమ అభిమాన నేతను చూసిన యువతీయువకులు సంబురాల్లో మునిగిపోయారు. కేసీఆర్‌తో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు యువతీయువకులు ఆసక్తి చూపించారు.

## బీజేపీని నమ్మి 400 సీట్లిస్తే..

# పెట్రోల్ ధర రూ.400 చేరవచ్చు..? : కేటీఆర్



**హైదరాబాద్ క్విక్ టుడే:** పెట్రోల్ ధరలతో కాషాయపార్టీ ఇప్పటికే నడ్డి విరుస్తున్నదని, 'అబ్ కా బార్.. చార్ సౌ పార్' అంటున్న బీజేపీని నమ్మి ఓటేస్తే ఇగ ఆగమేనని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. వాళ్ల చార్ సౌ అనేది సీట్ల గురించి కాదని, పెట్రోల్ రేట్ల గురించని ఆయన చమత్కరించారు. ఈ మేరకు కేటీఆర్ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఆ పోస్టుకు నవ్వుతున్న ఎమోజీని జతచేశారు. అదేవిధంగా 2014లో రూ.70 గా ఉన్న పెట్రోల్ ధర 2024 నాటికి రూ.110 కు చేరిందని అంకెలతో సూచించారు. బీజేపీకి 400 సీట్లిస్తే 2029 నాటికి లీటర్ పెట్రోల్ ధర రూ.400 కు చేరుతుందేమోనని ఆ అంకెలతోనే అనుమానం వ్యక్తంచేశారు.

## అకాల వర్షానికి

# రైతన్నలు ఆగం

- రైతులను అదుకునే నాధుడే లేరా
- తూకం వేసిన బస్తాలు 4500 లారీలు రాక తడిసిన బస్తాలు ఇష్టానుసారంగా కొనసాగుతున్న వడ్లు కోనుగోలు కేంద్రాలు
- లారిలో లోడ్ వేసిన బస్తాలు తడువడంతో మల్లి దింపుతున్న హామాలిపై ఆదికారుల పర్యవేక్షన కరువు
- తడిసిన దాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే కోనుగోలు చేయాలని రైతుల డిమాండ్



**గుండాల, క్విక్ టుడే:** గుండాల మండల కేంద్రములోని దేవుల్ల బండమీద సిసి బ్యాంకు ఆద్వర్యంలో కోనుగోలు కేంద్రం నత్త నడుకన కోనసాగుతుంది హరిగోసలు పడుతున్న రైతన్నలు ఈదురు గాలులు ఆకాల వర్షంతో వడ్లు మొత్తం







కోట్టుకపోవడం జరిగింది రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట బండమీద వడ్లు పోసి నేల దాటిన కొంత మంది రైతుల వడ్లు తూకం వేయగ మిగత రైతుల తూకం వేయలేదు సుమారు తూకం వేసిన బస్తాలు 4500 బస్తాలు లారిలు రాక రైతులు 47 డిగ్రీల ఎండలో పడిగాపులు రాస్తున్నారు నత్తనడుకన వడ్లు కోనుగోలు కేంద్రాలు నడుస్తున్నా పై ఆదికారుల పర్యవేక్షన లేకపోవడం వడ్లు కోనుగోలు కేంద్రాలు నత్తనడుకన సాగుతున్నాయి. మిల్లార్లు సహకరించగ లారిలు రాక రైతుల ఇబ్బందులు ఎవరితో చేప్పుకోవాలో తెలియక నానగోసలు పడుతున్న రైతులు ఈదురుగాలులతో కురిసిన వర్షానికి వడ్లు కొట్టుకొని పోయి చెరువులో పడటం జరిగింది ప్రభుత్వ అధికారులు స్పందించి తూకం వేసిన బస్తాలకు లారిలను పంపించి మిల్లుకు తరలి ంచాలని రైతులు అధికారులను ప్రభుత్వాన్ని కోరుకుం టున్నారు. రైతులు ఆరు గాలం పండించిన పంట బండమిద పోసిన కుప్పలు చేరువులోకి కోట్టుక పోవడం జరిగింది.

## విధి నిర్వహణలో అక్రమ వసూళ్లకు పాల్పడిన


# కానిస్టేబుల్ ని సస్పెండ్

### జిల్లా ఎస్పీ చందనా దీప్తి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 5.(క్విక్ టుడే )**
విధి నిర్వహణలో అక్రమ వసూళ్లకు పాల్పడిన కేతపల్లి పోలీసు స్టేషన్ కి చెందిన కానిస్టేబుల్ పి. మహేష్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా ఎస్పి చందన దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 28 న ఉదయం సమయంలో కోర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో విజయవాడ లో ఒక శుభకార్యానికి వెళ్లి హైద్రాబాద్ కు వస్తున్న వాహనంను తనిఖీ చేయగా అందులో తొమ్మిది బీర్లు ఉన్నాయని వారి పై కేసు నమోదు చేస్తాం అని బెదిరించి వారి వద్ద నుండి ఆరువేల రూపాయలు డిమాండ్ చేసి పక్కనే ఉన్న పెట్రోల్ బంక్ ద్వారా ఫోన్ పే చేయించుకుని తీసుకునట్లు బాధితులు పిర్యాదు చేయగా విచారణ అనంతరం నిర్దారణ కాగా ఈ రోజు సదరు కానిస్టేబుల్ నీ




సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ చందన దీప్తి మాట్లాడుతూ ఎవరైన విధి నిర్వహణలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM
VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD,
WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# ఆర్ఎన్ఎస్ రాయల్ మీడోస్ నూతన కమిటీ కార్యవర్గ ఎన్నిక



**బోడుప్పల్(క్విక్ టుడే):-**ఆర్ఎన్ఎస్ రాయల్ మెడోస్ నందు జరిగిన సర్వసభ్య సమావేశంలో కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది శ్రీ డి ప్రమోద్ కుమార్ గారిని కాలనీ ప్రెసిడెంట్ గానూ శ్రీ జే నర్సింగ్ రావు గారిని కాలనీ ప్రధాన కార్యదర్శి గాను %ూ%. ప్రసాద్ గారిని చైర్మన్ గాను ఎన్నుకోవడం జరిగింది.

అదేవిధంగా ముఖ్య సలహాదారునిగా శ్రవణ్ ప్రకాష్ గారిని, శ్యం గోపాల్ గారిని, వైస్ ప్రెసిడెంట్ గా నళిని గారిని, కే వేణుగోపాల్ గారిని, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సృజన్ గారిని జాయింట్ సెక్రటరీగా కార్తీక్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలి

### నల్లగొండ పట్టణంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 5. (క్విక్ టుడే )**నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం నల్గొండ పట్టణంలోని పలు వార్డులలో కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తూ ఓట్లు అభ్యర్థించారు.పట్టణంలోని 5, 12, 24, 30, 35, 37 తదితర వార్డులలోని అన్ని కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 5వ వార్డులోని శ్రీనివాస్ నగర్, దుర్గా కాలనీలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ నల్లగొండ అశోక్, మాజీ కౌన్సిలర్ అవుటర్ రవీందర్, కంచర్ల ఆనంద్ రెడ్డి, లలిత, పున్న వెంకన్న పాల్గొన్నారు. అదేవిధంగా 35 వ వార్డులో వార్డు ఇన్చార్జ్ ఇటికాల శ్రీనివాస్, భరత్, 37 వార్డులో వార్డు ఇంచార్జ్ నంద్యాల వీర బ్రహ్మానందరెడ్డి, సూరెడ్డి సరస్వతి, నాగమణి రెడ్డి 30వ వార్డులో స్థానిక కౌన్సిలర్ మారగోని నవీన్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, 24వ వార్డులో దుబ్బ అశోక్ సుందర్, మహిళా కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ దుబ్బరూప, 12వ వార్డులో మామిడి కార్తీక్, 27వ వార్డులో వార్డు ఇంచార్జ్ మహమ్మద్ ఇంతియాజ్ అలీ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

# బిజెపి నల్లగొండ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపు కోసం నల్లగొండ ప్రజలు సుము కత

### బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా భారీ బహిరంగ సభా ప్రాంగణాన్ని పరిశీలన నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి.



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 5. (క్విక్ టుడే )** నల్లగొండ జిల్లా కేంద్రంలో సోమవారం జరగబోయే భారీ బహిరంగ సభా వేదిక మేకల అభినవ్ స్టేడియంను జిల్లా బిజెపి నాయకులు సందర్శించి అక్కడ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ 30 వేల మందితో జరగబోయే భారీ బహిరంగ సభకు బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా విచ్చేయనున్నారు అందులో భాగంగా ఆదివారం సభా వేదికను పరిశీలించి అన్ని ఏర్పాట్లు చేయించడం జరుగుతుంది అన్నారు . బిజెపి నల్లగొండ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపు లక్ష్యంగా నల్లగొండ ప్రజలు ఎంతో సుముకతంగా ఉన్నారు వారికి మద్దతుగా సోమవారం జరగబోయే భారీ బహిరంగ సభకు నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ విచ్చేసి ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రబారి చాడ శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ ఇన్చార్జ్ సుభాష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్ పార్లమెంటు కో కన్వీనర్ పిల్లి రామరాజు భువనగిరి అసెంబ్లీ ప్రభారి పోతేపాక సాంబయ్య జిల్లా కార్యదర్శి మిరియాల వెంకటేశం పాశం శ్రీనివాస్ రెడ్డి జిల్లా మీడియా కన్వీనర్ గడ్డం మహేష్ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.....

# కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కో-ఆర్డినేటర్ గా నాంపల్లి నరసింహ



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 5. (క్విక్ టుడే )**నల్లగొండ పార్లమెంట్ లీగల్ సెల్ కో-ఆర్డినేటర్ గా న్యాయవాది నాంపల్లి నరసింహ నియమితులయ్యారు.కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ అశోక్ గౌడ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.నల్లగొండ పార్లమెంట్ లీగల్ సెల్ కో-ఆర్డినేటర్ గా నియమితులైన నాంపల్లి నరసింహ ఆదివారం పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీగల్ సెల్ కన్వీనర్ గా తన నియమకానికి కృషి చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర చైర్మన్ పోన్నం అశోక్ గౌడ్, న్యాయవాది లింగంపల్లి శ్రీనుకు కృతజ్ఞతలు తెలిపారు.

# పాతబస్తీ లో 12వార్డ్, హౌసింగ్ బోర్డు కాలనీ లో బీజేపీ ఎన్నికల ప్రచారం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 5. (క్విక్ టుడే )**
నల్లగొండ పట్టణం పాతబస్తీ 12వార్డ్ మునుగోడు రోడ్డు హౌసింగ్ బోర్డు కాలనీ పోలింగ్ బూత్ నెంబర్ 48లో బీజేపీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ని ఎన్నికల్లో గెలిపించాలని కోరుతూ బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి కరపత్రం అందించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు .. ఈ ప్రచారం లో బీజేపీ రాష్ట్ర నాయకులు, భువనగిరి అసెంబ్లీ బీజేపీ ప్రభారీ పోతేపాక సాంబయ్య, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పెరిక మునికుమార్, బూత్ అధ్యక్షులు శివ శంకర్, ఉదయ్ కుమార్,శ్రీకాంత్, సురేష్ కుమార్, పాలకూరి సాయిరాం, పెరిక రాకేష్, చింద్యాల చైతన్య, శరత్, రమేష్, గణేష్, బంటీ,రాజేష్,భరత్, సంతోష్, నాగరాజు, గిరి, హరీష్ కుమార్, గౌతమ్, వినయ్, శ్రీనివాస్ చారి, విగ్నేశ్వర్, నర్సింహా, ప్రసాద్, మింటూ, మురళి, హరి కృష్ణ, సందీప్,తదితరులు పాల్గొన్నారు,

# పిల్లి రామరాజు రాకతో బీజేపీ కి పెరిగిన జోష్

### వివిధ పార్టీల నుండి బీజేపీ లోకి భారీ చేరికలు
### పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం
### బి జె పి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి బారి మెజారిటీతో గెలవడం ఖాయం
### నల్లగొండ పార్లమెంట్ కో కన్వీనర్ - పిల్లి రామరాజు యాదవ్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 5. (క్విక్ టుడే)**
నల్లగొండ మండలం దోమనపల్లి గ్రామ పంచాయితీ పరిధి నారబోయిన గూడెంకి చెందిన పలువురు పిల్లి రామరాజు యాదవ్ సమక్షంలో తమ క్యాంప్ కార్యాలయంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూనల్లగొండ




నియోజకవర్గంలో పెరిగిన బీజేపీ జోష్ పెరిగిందన్నారు.నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైది రెడ్డి గెలుపే ధ్యేయంగా వివిధ పార్టీల నుండి భారీ చేరికలు కొనసాగుతున్న అన్నారు.దేశంలో యువత మొత్తం బీజేపీ వైపు చూస్తుందిఅన్నారు.కాషాయం అడ్డ గా మారనున్న నల్లగొండ గడ్డఅని . బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి భారీ మెజార్టీ తో గెలువనున్న రన్నారు.400 సీట్లలో మూడవసారి మోడీ అధికారంలోకి రావడం పక్క.అందులో మన శానంపూడి సైది రెడ్డి కూడా ఉండడం పక్క అని ధీమా వ్యక్తం చేశారు.వృద్ధులను అడిగిన కూడా నరేంద్ర మోడీ కి ఓటు వేస్తాం అంటున్నారు అని అన్నారు.శానంపూడి సైది రెడ్డి గెలుపు కోసం వారం రోజులు పార్టీకి కష్ట పడండి అని కార్యకర్తలు నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో ముక్కలముల సైదులు, నారబోయిన మల్లేష్, నారబోయిన మారయ్య,తోటకూర సాయి,దాసరి ప్రవీణ్, నారబోయిన సైదులు, నారబోయిన నరసింహ, తోటకూర మధు, నారబోయిన ప్రవీణ్, నారబోయిన జగన్, నారబోయిన స్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పటిష్ట నిఘా

### ఓటర్లను ప్రభావితం చేసే నగదు, మద్యం, ఇతర వస్తువుల పై ఉక్కుపాదం..
### ఎన్నికలు కోడ్ అమలోకి వచ్చినప్పటి నుండి 14 కోట్ల 42 లక్షల నగదు,మద్యం,ఆభరణాలు, ఇతర వస్తువులు సీజ్.
### జిల్లా వ్యాప్తంగా వివిధ కేసులలో ఉన్న 943 మంది బైండోవర్, 116 ఆయుధాలు డిపాజిట్.
### ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు.
### జిల్లా ఎస్పి చందనా దీప్తి.



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 5. (క్విక్ టుడే)**

పార్లమెంట్ ఎన్ని కల నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం మద్యం, డబ్బు ఇతర వస్తువుల అక్రమ రవాణా పై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నదనీ జిల్లా ఎస్పి చందనా దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా వ్యాప్తంగా మూడు అంతర్రాష్ట్ర, ఐదు అంతర్ జిల్లా చెక్ పోస్టులను, ఏర్పాటు చేసి క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నదని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి ఈరోజు వరకు దాదాపు జిల్లా వ్యాప్తంగా 3 కోట్ల 89 లక్షల 67 వేల నగదు, 27 లక్షల 43 వేల విలువ గల మద్యం, 6 లక్షల 53 వేల విలువగల గంజాయి, 5 కోట్ల 73 లక్షల విలువ గల ఆభరణాలు, 3 కోట్ల 73 లక్షల విలువగల ఇతర విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర వస్తువులు సీజ్ చేశాం అన్నారు. అంతే కాకుండా సర్వేలెన్స్ టీమ్స్,స్టాటికల్ టీమ్స్ ద్వారా ఎప్పటికప్పుడు పరవేక్షిస్తున్నమని అన్నారు.

**ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు..**
ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రజలంతా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రశాంత వాతావరణం కల్పించి పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని భద్రతా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎక్కడా శాంతిభద్రతల సమస్యలు, ఘర్షణలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటూ ఇప్పటికీ వివిధ కేసులలో ఉన్న పాత నేరస్తులను రౌడీ షీటర్స్ ను 512 కేసులలో 943 మందిని బైండోవర్ చేయడం జరిగింది. వీరందరికి మళ్ళీ తిరిగి నేరాలకు పాల్గొన్నకుండా జిల్లా పోలీసు కార్యాలయంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందని, వీరిపై గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు.అలాగే జిల్లా వ్యాప్తంగా లైసెన్స్ కలిగిన వ్యక్తుల నుంచి 116 ఆయుధాలను డిపాజిట్ చేయడం జరిగిందనీ తెలిపారు.ఎన్నికల్లో ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అన్నారు.

## కుందూరు రఘువీర్ రెడ్డిని
# భారీ మెజార్టీతో గెలిపించాలి

### గుమ్ముల మోహన్ రెడ్డి, వంగూరి లక్ష్మయ్య

**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే5. (క్విక్ టుడే )**నల్లగొండ మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు అన్నారు.ఆదివారం అన్నెపర్తి, ముషంపల్లి, వెలుగుపల్లి, దండంపల్లి ఎంపిటిసి పరిధిలోని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శాసనసభ ఎన్నికల్లో మంత్రి కోమటిరెడ్డి గెలిపించిన విధంగానే కుందూరు రఘువీర్ రెడ్డిని ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నల్గొండ నియోజకవర్గంలో ఎంపీ రఘువీర్ రెడ్డికి లక్ష మెజార్టీ ఇస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇచ్చిన హామీని మనమంతా నిలబెట్టుకోవాలని తెలిపారు. గతంలో అధికారం లేకున్నా ప్రతి గ్రామంలో మనకు మెజార్టీ వచ్చిందని తెలి పారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉన్నం దున ప్రతి గ్రామంలో అత్య ధిక మెజార్టీ వచ్చేందుకు పార్టీ శ్రేణులు కష్టపడాలని



కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండ మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలన్నీ ప్రారంభమవుతాయని తెలిపారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు తప్పకుండా ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బీరం స్వాతి కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జూలకంటి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు సైదులు, వెంకటరెడ్డి, జక్కల దశరథరెడ్డి, శ్రీనివాసరెడ్డి, చింతా యాదగిరి, గుండబోయిన వెంకన్న ,పేర్ల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం సీనియర్ నాయకులు అంజిరెడ్డి మృతి

# ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**హాస్పిటల్ కు పార్థివ దేహం అప్పగింత**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 5.(క్విక్ టుడే )**తన జీవితాంతం పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించిన మహా నాయకుడు కామ్రేడ్ నన్నూరి అంజిరెడ్డి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారుతిప్పర్తి మండలం అంతయ్య గూడెం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు నన్నూరి అంజిరెడ్డి శనివారం రాత్రి అనారోగ్యంతో మరణించినారు ఆదివారం ఉదయం వారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అంతిమయాత్ర అనంతరం జిల్లా కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్ లకు అందజేశారు. గ్రామ కూడలిలో జరిగిన సంతాప సభలో జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గంలో పేదల ఇళ్లస్థలాల కోసం పంచరాయి పోరంబోకు భూములను పేదలకు పంపిణీ చేయడంలో కీలకపాత్ర పోషించాలని అన్నారు. రైతు వ్యవసాయ కార్మిక సంఘాలలో జిల్లా నాయకుడిగా పాలేరుల సంఘం ఏర్పాటుచేసి జీతాలు పెంపు కోసం వ్యవసాయ కూలీల వరి నాట్లు కూలి రేట్ల పెంపు కోసం పోరాడిన నాయకుడిని అన్నారు. రాజకీయాల్లో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా నీబద్ధతతో ఎక్కడ వరకు ఎర్రజెండా నాయకత్వంలో పనిచేశారని కొనియాడారు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ అంజిరెడ్డి గారి పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కంకణ భద్దులు కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండి ఎర్రజెండా నాయకత్వంలో నల్గొండ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజా సమస్యల పట్ల నల్లగొండ సాగు తాగునీరు కోసం ఎస్ఎల్బీసీ ద్వారానే పరిష్కార మార్గం అని సిపిఎం చేపట్టిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించి విజయం సాధించారాని అన్నారు.సిపిఎం మండల కార్యదర్శి మన్నెం బిక్షం అధ్యక్షతన జరిగిన సంతాప సభలో కుటుంబ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి మందడి సువర్ణ సీపీఎం రాష్ట్ర,జిల్లా, మండల,వివిధ ప్రజా సంఘాల తుమ్మల వీరారెడ్డి నారి ఐలయ్య డబ్బికార్ మల్లేష్, మల్లు నాగార్జున రెడ్డి చినపాక లక్ష్మీనారాయణ ఊట్కూరు నారాయణ రెడ్డి, మల్లు గౌతమ్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఎడ్ల సైదులు వెంకటేశం , ఆనంతుల శంకరయ్య, ఎండి సలీం, దండంపల్లి సత్తయ్య తుమ్మల పద్మ దండెంపల్లి సరోజ, బిమాగాని శ్రీనివాస్ , బీమార్జున్ రెడ్డి, వంటేపాక యాదగిరి, బిమాగాని గణేష్, ఆకిటి లింగయ్య, శిశిధర్, దొంగరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ సైదిరెడ్డి ,లొడంగి గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులు పాశం రామ్ రెడ్డి సంపత్ రెడ్డి,సర్పంచ్ సిరిగిరి పద్మ, వెంకటరెడ్డి, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# నిస్వార్ధంగా ప్రజలకు సేవలు అందించిన వ్యక్తి నన్నూరి అంజిరెడ్డి

**సిపిఎం నాయకులు నన్నూరి అంజిరెడ్డి మృతి**

**అంజిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 5.(క్విక్ టుడే)** నలగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి తిప్పర్తి మండలం అంతయ్య గూడెం గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు నన్నూరి అంజి రెడ్డి మరణించడంతో వారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంజి రెడ్డి తను నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి, నిస్వార్ధంగా ప్రజల కోసం సేవలు అందించారని అన్నారు.కమ్యూనిస్టు (మార్క్సిస్ట్) నాయకులుగాపీడిత ప్రజల కోసం కడదాకా తన సేవలు అందించారని కొనియాడారు. నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నల్గొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిరిగిరి వెంకటరెడ్డి,లోడంగి గోవర్ధన్..నల్గొండ పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, తదితరులు వెంట ఉన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డిని అత్యంత మెజార్టీతో గెలిపించాలి

**ఎన్నారైలతో జానారెడ్డి, జైవీర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్.**

**కుందూరు రఘువీర్ రెడ్డికి ఎన్ఆర్ఐ ల సంపూర్ణ మద్దతు.**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 5. (క్విక్ టుడే )**సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ఆదివారం ఎన్నారైలతో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు . నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఎన్ఆర్ఐ లు స్పష్టం చేశారు. విద్య, వైద్యం, ఉపాధి కల్పనతో పాటు ఎన్ ఆర్ ఐ ల సమస్యలపై తమ ప్రభుత్వం మరింత దృష్టి సారిస్తుందని జానారెడ్డి, జైవీర్ రెడ్డిలు హామీ ఇచ్చారు. తన సోదరుడు రఘువీర్ రెడ్డిని ప్రభుత్వ పాఠశాలలో చదివించి నాలుగు దశాబ్దాల క్రితమే జానారెడ్డి ఎందరికో ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి గుర్తు చేశారు.

# కారు గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**నల్లగొండ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 5.(క్విక్ టుడే )** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బి ఆర్ఎస్ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి వాకర్స్ కోరారు. ఆదివారంవేకువ ఝామునుండే..నల్లగొండ పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి ఎన్ జి కాలేజ్ వద్ద మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి తోకలిసి.. మార్నింగ్ వాకర్స్ ను కలిసి, ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా కలిసి ఓటు అభ్యర్థించారు..వారికి..ఉదయపు నడకదారులనుండి విశేష స్పందన లభించింది.అనంతరం టీ కొట్టు లో.. టీ తయారు చేసారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, లోడంగి గోవర్ధన్,మెరుగు గోపి,రావుల శ్రీనివాస్ రెడ్డి,వీరాచారి గంజి రాజేందర్,దొడ్డి రమేష్, వీరమళ్ళ భాస్కర్, మాతంగి అమర్,సతీష్, బీపంగి కిరణ్ సురిగి సురేష్,తదితరులు వెంట ఉన్నారు.

# కారు గుర్తుపై ఓటు వేసి కంచర్ల కృష్ణారెడ్డికి గెలిపించాలి

**మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సతీమణి రమాదేవి**





**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 5. (క్విక్ టుడే)** నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సతీమణి కంచర్ల రమాదేవి . బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి తరఫున. నల్లగొండ పట్టణంలోని వీటి కాలనీలోని, షణ్ముఖ టవర్స్, సాయినాథ్ ఆర్కేడ్, ఎస్ ఎస్, తో పాటు పలు అపార్ట్ మెంట్ లలో విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భం గా రమాదేవి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను.. నెరవేర్చాలన్నా.. ఢిల్లీలో తెలంగాణ గొంతు వినిపించాలన్నా...బిఆర్ఎస్ పార్టీ గెలవాలని.. ప్రత్యేక తెలంగాణ ను సాధించిన ఉద్యమ పార్టీ... %దీ=ా% మాత్రమే తెలంగాణా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చగలదని.. అందుకే కంచర్ల కృష్ణా రెడ్డి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో.. మెరుగు గోపి రావుల శ్రీనివాస్ రెడ్డి గోవిందరెడ్డి.. కంచర్ల సోదరీమణి దేశిడి శ్రీలత.. రావుల రేణుక,కంచర్ల విజయ సిరికొండ మాధవి,కుంభం రాధిక..పవన్ తదితరులు పాల్గొన్నారు

# పినపాక 110, స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచిన ఈవీఎంలు



**పినపాక మే 5 క్విక్ టు డే న్యూస్ :** మరో వారం రోజుల్లో పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలోమహబూబాబాద్ (ఎస్టి) పిసి పరిధిలోని 110- పినపాక (ఎస్టి) అసెంబ్లీ సెగ్మెంట్లలో 250 పోలింగ్ స్టేషన్లకు గాను ఈవీఎం లను కమిషనింగ్ చేసి స్ట్రాంగ్ రూములో భద్రపరచడం జరిగిందని, 110 పినపాక (ఎస్టి )అసెంబ్లీ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి/ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నర్వ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం

**-గడ్డం వంశీకృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపిస్తాం.నర్వ గ్రామ బూత్ ఇంచార్జి ఆగిడి లింగన్న**





**చెన్నూర్, మే 05. క్విక్ టుడే న్యూస్:** చెన్నూర్ నియోజకవర్గం జైపూర్ మండలం నర్వ గ్రామం లో బూత్ ఇంచార్జి ఆగిడి లింగన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ఇంటింటా నిర్వహించారు.ఈ నెల మే 13 న జరిగే పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గారి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దాగమకుమార్,కామెర్ ప్రవీణ్,జాడి శ్రీనివాస్,రామగిరి వెంకటేష్,మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్ నాయకులు ప్రచారంలో పాలుగొనడం జరిగింది.

# యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక చేయుత



**చెన్నూర్, మే 05. క్విక్ టుడే న్యూస్:**

చెన్నూర్ నియోజకవర్గంలోని మందమర్రి పట్టణంలోని 20 వార్డ్ కి చెందిన మామిడాల పోచమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని యువజన కాంగ్రెస్ నాయకుల దృష్టికి రావడంతో వారు తమ వంతు తోచిన సహాయాన్ని అందించడం జరిగింది.25 కిలోల రైస్ బ్యాగ్ నిత్యవసర సరుకులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సేవదల్ జిల్లా అధ్యక్షులు ఎండీ ఆఫీస్ రెహమాన్ యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ రేవెల్లి శ్రీకాంత్ మందమర్రి యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండి నయీమ్ నాయకులు రాంబాబు అయిదా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 1300 వందల ఓబీ వర్కర్ల వేతనాలు పెంచాలి

**ఎమ్మెల్యే,సింగరేణి యాజమాన్యం**

**కార్మికుల పట్ల మధ్యవర్తిత్వం వహించాలి**

**మణుగూరు ఏరియా కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ విజ్ఞప్తి**



**పినపాక మే5. క్విక్ టు డే న్యూస్**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా పీకే ఓసి సెక్షన్ 2, ఓసి 4, మణుగూరు ఓసి లలో మట్టి వెలికితీత (ఓ బి)పనులు నిర్వహిస్తున్న గుజరాత్ కు చెందిన ఓబి కంపెనీలు, దుర్గ ఇన్ ఫ్రా మైనింగ్ కంపెనీ లిమిటెడ్, (డింపుల్) మహాలక్ష్మి ఇన్ ఫ్రా మైనింగ్ కంపెనీ లిమిటెడ్ లో పనిచేస్తున్న సుమారు 1300 మంది ఓబి వర్కర్ల వేతన పెంపు ప్రతిష్టంభన పై స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మణుగూరు ఏరియా సింగరేణి యాజమాన్యం మధ్యవర్తిత్వం వహించి, సమస్యను పరిష్కరించి కార్మికులచే సమ్మె విరివింప చేయాలని మణుగూరు ఏరియా సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కోరారు, ఈనెల మూడవ తేదీన ఐ ఎన్ టి యు సి అనుబంధ ఓ బి వర్కర్స్ యూనియన్ ఓబి యాజమాన్యాలతో చేసుకున్న ఒప్పందాన్ని నిరసిస్తూ గత మూడు రోజులుగా మణుగూరు ఏరియాలో మూడు ఓబి కంపెనీలలో ఓబి వర్కర్లు చేపట్టిన విధుల బహిష్కరణ శిబిరాన్ని ఆదివారం జేఏసీ నాయకులు సందర్శించారు, ఓ బి యాజమాన్యాలకు వర్కర్లకు మధ్య ఒక వారధిగా చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేసినప్పటికీ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులతో చర్చలు జరపం అని ఓ బి యాజమాన్యాలు ప్రత్యేకించి దుర్గా మేనేజర్ ముత్తు అహంకార ధోరణి ప్రదర్శించడం పట్ల నాయకులు నిరసన తెలిపారు, ఎవరి అండ చూసుకొని దుర్గ యాజమాన్యం తల బిరుసుతనంగా మాట్లాడుతున్నా రో తెలియటం లేదన్నారు, ఒకవైపు సింగరేణి అధికారులు మరోవైపు పోలీస్ అధికారులు మణుగూరు సిఐ కూడా కార్మిక సంఘాల నాయకులతో చర్చించి సమస్యను పరిష్కరించు కోమని తెలియజేసినప్పటికీని నేను మొనార్కుని నేను ఎవరి మాట వినను అని ముత్తు మాట్లాడటం పారిశ్రామిక సంబంధాలకు విఘాతం కలిగించే అంశంగా అభివర్ణించారు., మణుగూరులో పారిశ్రామిక అశాంతికి కారణం అవుతున్న ముత్తు లాంటి వారిపై సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కూడా గతంలో జేఏసీ కోరిందని కూడా గుర్తు చేశారు, ఓబి వర్కర్లలో కూడా కొంతమంది ఓబి యాజమాన్యాల ఇన్ ఫార్మర్లు ఉన్నారని ఓబి యాజమాన్యాలు నేర్పిన చిలక పలుకులనే మాకొద్దు కార్మిక సంఘాలు మా యాజమాన్యాలే మాకు ముద్దు అని పదే పదే వల్లే వేయడం సమస్యను పక్కదోవ పట్టించడం కూడా సమిష్టి కాంట్రాక్ట్ కార్మిక ప్రయోజనాలకు నష్టం జరిగినప్పటికిని, ఇప్పటికైనా యాజమాన్యాలకు ఇన్ఫర్మర్లుగా వ్యవహరించేవారు పద్ధతులు మార్చుకోవాలని కోరారు.

విషయాన్ని చెడగొట్టే వారు పుల్లలు పెట్టినా నిజమైన కార్మికులు కార్మిక సంఘాల నాయకుల నిస్వార్థ సేవలను అర్థం చేసుకోవాలని, కార్మిక సంఘాలను గౌరవించాలని కోరారు., హై పవర్ కమిటీ వేతనాలు అమలు అయితే ఓ బి వర్కర్లతో పాటు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు కూడా సంతోషిస్తారని ఆ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని కోరారు. మూడో తేదీ వేతన ఒప్పంద సమయంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఓబి వర్కర్ల మనోభావాలకు అనుగుణంగా వర్కర్లను కూడా భాగస్వాముల్ని చేస్తూ వేతన ఒప్పందం చేసి ఉంటే ఈ సమస్య ఉత్పనం అయి ఉండేది కాదని ఐ ఎన్ టి యు సి నాయకుల వైఖరిపై జేఏసీ నాయకులు అభిప్రాయపడ్డారు., జరిగిన తప్పిదాన్ని సరి చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సింగరేణి యాజమాన్యం ఓబీ వర్కర్లకు మెరుగైన వేతన ఒప్పందం జరిగేలా సంక్షేమం కోసం వెంటనే కార్మికులచే సమ్మె విరమింప చేయించి ఓబి పనులు పునరుద్ధరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, పెనుగొండ నాగార్జున (ఐ ఎఫ్ టి యు) గడ్డం వెంకటేశ్వర్లు, సురేందర్ (ఏఐటీయూసీ) గద్దల శ్రీనివాసరావు (సిఐటియు) వరదల సమ్మయ్య (కాంటాక్ట్ కార్మిక హక్కుల పరిరక్షణ సంఘం) కందగట్ల సురేందర్, బానోత్ రామ్ సింగ్, (ఐ ఎఫ్ టి యు) చంద్రన్న వర్గం తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియం నుండి హన్మకొండ కలెక్టరేట్ వరకు ఓటర్లను చైతన్యవంతం చేయుటకు నిర్వహించిన 5కె రన్







**వరంగల్ :** పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకునిఆదివారం ఉదయం వరంగల్, హన్మకొండ జిల్లా ఎన్నికల అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియం నుండి హన్మకొండ కలెక్టరేట్ వరకు ఓటర్లను చైతన్యవంతం చేయుటకు నిర్వహించిన 5కె రన్ లో పాల్గొన్న వరంగల్, హన్మకొండ జిల్లా ల కలెక్టర్లు పి. ప్రావీణ్య, సిక్తా పట్నాయక్, వరంగల్ పోలిక కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్, వ్యయ పరిశీలకులు ఏ. దిలీబన్, ధీరజ్ సింగా, ఎంపిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖేడే, ఆదనవు కలెక్టర్ లు రాధిక గుప్తా, సంధ్యారాణి, ట్రైనీ ఐపీఎస్ శుభం, కాకతీయ యూనివర్సిటీ వి సి తాటికొండ రమేష్,ఎన్ ఐ టి డైరెక్టర్ విద్యాధర్ సుబుద్ది, డిసిపి అబ్దుల్ బారి, వరంగల్, హన్మకొండ జిల్లా అధికారులు, ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది,స్వచ్ఛంద సంస్థలు, వాకేర్స్ అసోసియేషన్స్, దివ్యంగులు,యువతి, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పౌరుడి అస్తిత్వానికి ప్రతీక ఓటు అని, ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి ఓటుకు ఉన్నదని అన్నారు. ఒక వ్యవస్థకు ప్రజా ప్రతినిధి ఎంత అవసరమో, ఆ ప్రజా ప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరమని అన్నారు. ఎన్నికల్లో వోటింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ ఆధ్వర్యంలో ఓటర్లను చైతన్యం కల్పించుటకు వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. భారత ప్రజాస్వామ్య పరిరక్షణకోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని చెప్పారు. హన్మకొండ జిల్లా కలెక్టర్లు సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ యువ ఓటర్లు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. ఈ నెల 13న ఎన్నికల పోలింగ్ రోజున ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓటు హక్కు కలిగిన ఓటర్లు ఓటు వేసే విధంగా యువ ఓటర్లు చైతన్యవంతం చేయాలన్నారు. ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగులు ఈ నెల 3 నుండి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ఓటు వినియోగించు కోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎన్నికలలో పోలింగ్ కు సంభందించిన సందేహాల నివృత్తి కోసం స్కాన్ చేసి తెలుసుకొనే ఓటర్ బడ్డీ లోగోను వారు ఆవిష్కరించారు. ఈ నెల 13వ తేదీన ఓటు ఖచ్చితంగా వేస్తామని చేత ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం 5కె రన్ లో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిధులు మెడల్స్, ప్రశంస పత్రాలు అందించారు.

## రఘునాథపల్లి మండలం కోడూరు గ్రామంలో విషాదం



**జనగామ:** పిడుగు పాటుతో యువకుడు, ఆవు, లేగదూడ మృతి... వ్యవసాయ భావి వద్ద దాసరి అజయ్( 23) యువకుడు పిడుగు పాటుతో మృతి...

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

### : జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**వరంగల్, 5 మే 2024:** మే 6 వ తేదీ సోమవారం) కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య నేడోక ప్రకటనలో తెలిపారు. అధికారులు, సిబ్బంది పార్లమెంట్ ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు, ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రాకూడదని కలెక్టర్ ఆ ప్రకటన లో కోరారు.

## ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం రద్దు

### : బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

**వరంగల్, 5 మే 2024:** (సోమవారం) జీ డబ్ల్యూ ఎం సి ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే నేడోక ప్రకటనలో తెలిపారు.లోకసభ ఎన్నికలను పురస్కరించుకుని అధికారులు,సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున కార్యక్రమాన్ని తాత్కాలికం గా రద్దు చేస్తున్నట్లు, ఇట్టి విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు జీ.డబ్ల్యూ.ఎం.సి కార్యాలయానికి రావద్దని ఈ సందర్భం గా కమిషనర్ ప్రజలను కోరారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్

**స్టేషన్ ఘనపూర్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం చిల్పూర్ మండలంలోని మల్కాపూర్, చిల్పూర్, చిన్నపెండ్యాల గ్రామాలలో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లలో స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి గారు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర గార్లతో కలసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గారు పాల్గొన్నారు.శాసనసభ్యులు కడియం శ్రీహరి గారి కామెంట్స్...వర్ధన్నపేటలో చెల్లని రూపాయి వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎట్లా చెల్లుతుంది.రాష్ట్ర ప్రజలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి గార్ల నాయకత్వాన్ని ఆశీర్వదించి బీఆర్ఎస్ ను బొంద పెట్టారు.సాక్షాత్తు ముఖ్యమంత్రి గారే కడియం శ్రీహరి గారి అనుభవం కావాలి అని కాంగ్రెస్ లోకి ఆహ్వానించినట్లు వారు మొన్న సభలో తెలిపారు.ముఖ్యమంత్రి గారి పిలుపు మేరకు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాను.బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయాక కేసీఆర్ కుటుంబం చేసిన అవినీతి ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి.లిక్కర్ కేసులో కవిత ఇరుక్కుని తెలంగాణ పరువు తీసింది.శాసనసభ ఎన్నికల్లో నన్ను నమ్మి ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ ఇండ్లల్లో, పదవుల్లో, ప్రభుత్వ పథకాల్లో, ఇతర పనుల్లో ప్రాధాన్యత ఉంటుంది. గత ఎమ్మెల్యే ఈ నియోజకవర్గ అభివృద్ధికి ఎం చేయలేదు. పనులు, పదవులు, దళిత బంధు అమ్ముకున్నాడు.నేను నిజాయితీగా ఉండి పేదవాళ్లకు సహాయం చేస్తాను.పెద్ద పెండ్యాల అభివృద్ధికి కృషి చేస్తాను.పెద్దపెండ్యాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తాను.ఆరు నెలల్లో సాగు నీరు అందిస్తాను.భూ కబ్జా రాయుడు అరూరి రమేష్ వస్తే మన బతుకులు ఆగమే.ఎంపీగా డాక్టర్ కడియం కావ్యను గెలిపిస్త నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు తెచ్చుకునే అవకాశం ఉంటుంది.విభజన చట్టంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కేంద్ర బీజేపీ నెరవర్చలేదు.మళ్ళీ ఇప్పుడు ఏం ముఖం పెట్టుకొని బిజెపి ఓట్లు అడుగుతుంది.30 సంవత్సరాలుగా నన్ను స్టేషన్ ఘనపూర్ ప్రజలు ఆశీర్వదించి ఆదరిస్తున్నారు.ఇప్పుడు కడియం కావ్యగారిని మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్న.పిసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర కామెంట్స్నియోజకవర్గ అభివృద్ధికి కడియం శ్రీహరి గారిని మనస్పూర్తిగా ఆహ్వానించాను. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రథమ స్థానం కల్పించాలి.కేంద్రంలో రాహుల్ గాంధీ గారు ప్రధాని కావాలంటే కడియం కావ్య గారిని గెలిపించాలి.పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనీ నియోజకవర్గాలలో అత్యధిక మెజారిటీ స్టేషన్ ఘనపూర్ నుండి ఉండాలి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఘనపూర్ పవర్ ఏంటో చూపించాలి .డా.కడియం కావ్య గారి కామెంట్స్...రాజ్యాంగానికి – రాక్షసత్వానికి జరుగుతున్న ఎన్నికలు ఇవి.రాజ్యాంగాన్ని రద్దు చేస్తాం రిజర్వేషన్లు రద్దు చేస్తాం అంటున్న రాక్షసుడు నరేంద్ర మోడీ.ఈ ఎన్నికల్లో బీజేపీ ప్రజలు బుద్ధి చెప్పాలి.ఎస్సీలు, క్రిస్టియన్ లు, ముస్లిం లు, మహిళలు అంటే మోడీకి గిట్టదు.రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడిన మోదీ ప్రభుత్వం.. కార్పొరేట్ కంపెనీలకు మాత్రం దేశ సంపదను దోచిపెట్టింది.వరంగల్ అభివృద్ధికి మోడీ చేసింది ఏమీ లేదు.కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్టు రాజయ్య ఇష్టం వచ్చినట్లు ఎగురుతున్నారు.మతిభ్రమించి ఇష్టం వచ్చిన వ్యాఖ్యలు చేస్తున్నారు.మీ ఇంటి ఆడబిడ్డగా నన్ను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉబ్బస వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉందాం !

**(07 మే 'ప్రపంచ ఉబ్బస దినం' సందర్భంగా)**

ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌజన్యంతో 'గ్లోబల్ ఇనిషియేటివ్ ఫర్ అస్తమా' నిర్వహించే 'ప్రపంచ ఉబ్బస దినాన్ని (వరల్డ్ అస్తమా డే)' మే మాసంలోని తొలి మంగళవారం, అనగా 03 మే 2021 రోజున ప్రపంచ దేశాలు (1998 నుంచి) ప్రతి ఏటా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాయి. ఐరాస గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 339 మిలియన్ల జనులు అస్తమా సమస్యతో బాధ పడుతున్నారని, 2016లో దాదాపు 4.18 లక్షల (రోజుకు 1,150) మరణాలు నమోదైనాయని తేలింది. అస్తమా వ్యాధికి పూర్తి చికిత్స లేని కారణంగా, దానిని నియంత్రించడానికి, అస్తమా అటాక్‌లను తప్పించేందుకు వైద్య చికిత్సలు దోహదపడు తున్నాయి. ప్రపంచ ఉబ్బస దినం-2024 నినాదంగా 'అస్తమా విద్యతో ఎదిరించే శక్తి (అస్తమా ఎడ్యుకేషన్ ఎంపవర్స్)' అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతు ంది. అస్తమా పట్ల ప్రజల్లో పలు అపోహలు, అనుమానాలు, మూఢ నమ్మకాలు ఉన్నాయి. అస్తమా ఒక చిన్న పిల్లల అంటువ్యాధి అని, వ్యాయామాలు అసలే చేయకూడదని, అధిక మోతాదులో స్టీరాయిడ్స్ వాడితే తగ్గుతుందని నేటికీ ప్రజలు అపోహ పడడం విచారకరం.

**అస్తమా పట్ల కనీస అవగాహన:**

వాస్తవానికి అస్తమా ఏ వయస్సులోనైనా రావచ్చని, అంటువ్యాధి కాదని, వైద్యంతో నియంత్రించ వచ్చని, తక్కువ మోతాదులో స్టీరాయిడ్స్ పీల్చడం ద్వారా నియంత్రణలోకి వస్తుందన్న విషయం అందరం తెలుసుకోవాలి. అస్తమా వ్యాధి పట్ల ప్రజల్లో కనీస అవగాహన కల్పించుటకు, రోగులు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించడానికి, వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తలు తెలియచేయటానికి ప్రపంచ ఉబ్బస దినం వేదికను వినియోగిస్తారు. అస్తమా వ్యాధి తీవ్రతను పెంచే అలెర్జీ కారకాలుగా గాలి, రసాయన మరియు వాతావరణ కాలుష్యాలు మన ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తాయి. ఊపిరితిత్తుల నాళాలు సన్నబడడంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడడంతో పాటుగా శారీరక మరియు భావోద్వేగ ఒత్తిడి/బాధకు కారణం అవుతాయి. అస్తమా వ్యాధి లక్షణాలుగా ఊపిరాడని స్థితి, దగ్గు, ఛాతి నొప్పి, గురక లాంటి అనారోగ్య లక్షణాలు కనిపిస్తాయి.

**అస్తమా వ్యాధికి కారణాలు/తీసుకోవలసిన జాగ్రత్తలు:**

జన్యుపరమైన లేదా/మరియు గాలి (ధూళి కణాల) కాలుష్య కారణాలతో అస్తమా జనిస్తుంది. దుమ్ము, ధూళి, పెంపుడు జంతువులు, పుప్పొడి రేణువులు, అచ్చులనబడే (మౌల్డ్స్) సూక్ష్మజీవులు ఉన్న గాలిని పీల్చడం వల్ల అస్తమా పెరుగుతుంది. పొగ త్రాగడం, కలుషిత గాలి పీల్చడం, అతి వ్యాయామం, వైరస్‌లు సోకడం, తీవ్ర భావోద్వేగాలకు గురికావడం వంటి కారణాలతో అస్తమా తీవ్రత పెరుగుతుంది. అస్తమా నియంత్రణ కోసం క్రమం తప్పకుండా వైద్య సలహాలు తీసుకోవడం, అస్తమా ఇన్హేలర్ వెంట ఉంచుకోవడం, వైద్యుల సూచన మేరకు పరిమిత శారీరక వ్యాయామం చేయడం, పొగ త్రాగే దురలవాటును మానేయడం, దుమ్ము/ధూళి/పుప్పొడిరేణువులు కలిగిన గాలికి దూరంగా ఉండడం లాంటి జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి. పూర్తి చికిత్స అందుబాటులో లేని ఉబ్బసం వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం, నిర్ధారించబడిన తరువాత తగు జాగ్రత్తలతో కూడిన జీవనశైలిని మార్చుకోవడం, అపోహలకు దూరంగా ఉంటూ అస్తమాను నియంత్రించుకోవడం లాంటి అంశాలలో అవగాహన పెంచుకొని, అస్తమాకు దూరంగా, ఆరోగ్యానికి దగ్గరగా ఉండే ప్రయత్నం చేద్దాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

## రగులుతున్న కడలి కడుపు

క్రోధ భానుడి ఉష్ణ వాంతులు
నిప్పుల కుంపట్లో జవజీవాలు
రవ్వల్ని కక్కుతున్న ఎండలు
భరించశక్యం కాని తాపాలు
ఉక్కపోతల ఉడుకు ఉష్ణోగ్రతలు
ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వడగాలు
పెనంపై పేలాల్లా పేలుతున్న
జనాలు
అగ్నికి ఆహుతవుతున్న ఆవాసాలు
బూడిదవుతున్న పంచ ప్రాణాలు !

వేడిని జుర్రుకుంటున్న సాగరాలు
అదుపు తప్పిన ఉష్ణ తరంగాలు
సాగర గర్భాన ఉబికే ఉష్ణ
పీడనాలు
కడలి కడుపులో ఉష్ణ
అల్లకల్లోలాలు
జలదరిస్తున్న ఓడలు,
మత్స్యకారులు
మారుతున్న రుతు గతిరీతులు

జీవ వైవిధ్యానికే పడుతున్న తూట్లు
అంతరిస్తున్న సముద్ర జీవులు
విషతుల్యమవుతున్న పరిసరాలు !

మానవాళి నెత్తిన వేలాడుతున్న
కత్తులు
కళ్లు తెరవాలి డేంజరస్ ఈ–
తరాలు
చేయి చేయి కలిపితేనే శీతల
గాలలు
నరుక్కోవద్దు కూర్చున్న ధరణి
కొమ్మలు
తవ్వుకోవద్దు ఎవరి బొందను వారే
విన్నవించుకున్నా వినకుంటే..
ఎవరు చేసిన కర్మకు వారే
భాద్యులు !

మధుపాళీ
9949700037



## ఎమ్మార్పీఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం

**కొలిమిగుండ్ల, మే 5, :** కొలిమిగుండ్ల మండలంలోని నాగిశెట్టి పల్లె గ్రామంలో టిడిపి నాయకులు సురే ష్ నాయుడు, ఎమ్మార్పీఎస్ నాయకులు మందా విజయ్, మందా శ్రీనివాస్, దస్తగిరి, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్నఎన్నికల్లో ప్రజలంతా కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు.

# వ్యాధిగ్రస్తుడికి చేయూత



**మల్కాజిగిరి,,**
మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆర్కే నగర్ లో నివసిస్తున్న 33 సంవత్సరాల నిరంజన్ కాలేయం వ్యాధితో ఇబ్బంది పడుతూ ఇల్లు గడవడానికి కూడా ఇబ్బందిగా ఉన్న విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు భవాని నగర్ వాస్తవ్యులు ఉదారి సత్యనారాయణ యాదవ్, ఎన్.శశికాంత్ మానవతా దృక్పథంతో తమ వంతుగా ఆదివారం నిరంజన్ కు 25 కిలోల బియ్యం బస్తాను అందజేశారు. తన సమస్య తెలుసుకొని సహాయం చేసిన ఉదారి సత్యనారాయణ యాదవ్ కు నిరంజన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# అచ్చంపేటలో వేసవి సంగీత, నృత్య శిక్షణ శిబిరం ప్రారంభం




**అచ్చం పేట.**
స్వర్ణభారతి కళానిల యం కల్వకుర్తి వారి ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని స్థానిక న్యూ ఎక్సీడ్ ఉన్నత పాఠశాల లో ఆదివారం వేసవి సంగీత నృత్య శిక్షణ శిబిరంను ఆ పాఠశాల కరస్పాండెంట్ కపి లవాయి చంద్రమోహన్, సీనియర్ కళాకారుడు టి. రఘుపతి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 17 సంవత్సరాల కళా అనుభవం కలిగిన స్వర్ణభారతి కళానిలయం కల్వకుర్తి వారు అచ్చంపేట పట్టణంలో వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషమని, చిన్నారులు వేసవి సెలవులు వృధా చేయకుండా ఈ శిబిరంలో చేరి కళను నేర్చుకోవాలని, శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత వీటి ద్వారా కలుగుతాయన్నారు. చదువుతో పాటు ఇలాంటి కళల్లో ఆరి తేరాలని శిబిరంలో ఎక్కువ మంది పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు నారోజు మోహన్ మాట్లాడుతూ... 30 రోజుల పాటు కొనసాగే ఈశిబిరంలో కూచిపూడి నృత్యం, జానపద నృత్యం, పాశ్చాత్య నృత్యాలతో పాటు లలిత సంగీతం, సంగీత వాయిద్యాలలో శిక్షగానిచ్చిశిబిరం చివరి రోజున ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి నరేషాచారి, నృత్య గురువు అంజి,కళ్యాణ్, చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చెప్పులు కుట్టిన చేతులతోనే చరిత్ర తిరగ రాద్దాం

**నాగర్ కర్నూల్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి .ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**



**/ అచ్చంపేట**
చెప్పులు కుట్టిన చేతులతోనే చరిత్రను తిరగరాద్దామని నాగర్ కర్నూల్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని బికే ఫంక్షన్ హాల్లో మాదిగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన అచ్చంపేట మాదిగల ఆత్మగౌరవ సభ కు ముఖ్య అతిథులుగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజ్ , కళాకారుడు గిద్దె రాంనర్సయ్య లు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 80లక్షలకు పైగా ఉన్న మాదిగలకు ఒక్క ఎంపీ సీటు కూడా ఇవ్వకుండా మాదిగలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందనీ, ఓట్లు వేయడానికే మాదిగలు కావాలని మాదిగలను రాజకీయంగా ఎదగనీయకుండా కాంగ్రెస్ అణువణువున అనగ తొక్కుతుందని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాదిగలకు సముచిత స్థానం కల్పించిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు. కేంద్రంలో బిజెపి చేస్తున్న మత రాజకీయాలను తిప్పి కొట్టి ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పేందుకు అందరూ సిద్దంగా ఉండాలని కోరారు.చరిత్ర తిరగ రాయాలన్న, చరిత్ర సృష్టించాలన్న మాదిగలకే సాధ్యమన్నారు. కేవలం నేను మాదిగ జాతి కోసం బ్రతుకత లేనని సమాజంలో ఉన్న పేద ప్రజల కోసం పోరాడుతున్నానన్నారు .ఈ కార్యక్రమంలో నేతలు శంకర్ ,విజయ్ ,వెంకటయ్య, రవీందర్, గంట్ల సురేష్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రగతి చూసి ప్రజలంతా మళ్ళీ బిజెపి కే మద్దతు పలుకుతున్నారు



**కూకట్ పల్లి...**శనివారం సాయంత్రం కూకట్ పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ డివిజన్ లో మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రోడ్ షోలో, ముఖ్య అతిధి ఈటల రాజేందర్ తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,దేశం మొత్తం మరోసారి నరేంద్ర మోదీ ప్రధాని కావాలంటున్నారని అన్నారు. దేశ ప్రగతిని చూసి ప్రజలంతా బీజేపీ పార్టీకే మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ఈటల రాజేందర్ పట్ల మంచి స్పందన ఉందని తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్ గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయామని ధీమా వ్యక్తం చేశారు. ఈ రోడ్ షోలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి తిరు కళ్యాణ మహోత్సవం

## స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు







**కీసర** చీర్యాల లక్ష్మీ నరసింహ స్వామి తిరు కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. యాదాద్రి ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆలయ ఫౌండర్, ఛైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతుల మీదుగాకు స్వామివారి తీరు కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ పాల్గొన్నారు.స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని వీక్షించేందుకు నగర పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. చీర్యాల లక్ష్మీ నరసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఉచిత వైద్య శిబిరం భక్తుల కోసం ఎర్పాటు చేశారు.ఈసీఐఎల్ సోలీస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో తెలంగాణ రాష్ట్ర సినీ ఆటోగ్రఫీ, ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్, రామగుండం ఎమ్మెల్యే మకన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మాజీ కలెక్టర్ ఎంవీ రెడ్డి, కీసర మండల ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీ నారాయణ, ధర్మకర్త శ్రీహరి లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభ్యున్నతి భాజపాతోనే సాధ్యం

**- కేంద్ర మంత్రి డా., ఎల్ ముర్గన్**



**అచ్చంపేట .**
గిరిజనుల అభివృద్ధి అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని కేంద్ర సమాచార, పశు సంవర్ధక, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ అన్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని శ్యామ్స్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నాగర్కర్నూల్ పార్లమెంట్ గిరిజనుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి మురుగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సమాజంతో భారతీయ జనతా పార్టీకి అవినాభావ సంబందం ఉంటుందని, గిరిజనుల స్థితి గతులలో మార్పు తెచ్చిన బిజెపికి గిరిజనులు అండగా నిలుస్తున్నారని అన్నారు.భారత ప్రథమ మహిళగా గిరిజన బిడ్డను నిలిపిన ఏకైక పార్టీ బిజెపి మాత్రమేనని, తెలంగాణకు గిరిజన యూనివర్సిటీ ఇచ్చిన ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం అని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు గిరిజనుల మద్దతుగా నిలవాలని,ప్రపంచ దేశాల్లో భారత్ నీ విశ్వగురువుగా నిలపటమే లక్ష్యంగా పనిచేస్తున్న నరేంద్ర మోడీ ని మూడో సారి ప్రధానిగా గెలిపించాలని, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భరత్ ను గెలిపించేందుకు గిరిజనులు ఏకం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు రాములు , గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్, భాజపా నాయకులు కట్ట సుధాకర్ రెడ్డి, మంగ్య నాయక్, రవి నాయక్, రేణయ్య, గణేష్ మోడీ, పత్య నాయక్, చందులాల్ చౌహాన్, నరేందర్ రావు, సైదులు యాదవ్, జానకి, సుగుణమ్మ, కమలమ్మ, పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు అండ కాంగ్రెస్ పార్టీ

**కూకట్పల్లి ఇన్చార్జి.. బండి రమేష్**



**- కూకట్ పల్లి...**
కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు, సామాజిక న్యాయం చేస్తుందని, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. పలు చర్చిల పాస్టర్ల ఆహ్వానం మేరకు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, ఆదివారం కెపిహెచ్బి కాలనీలోని పలు చర్చిల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కాలనీ రోడ్ నెంబర్ వన్ లోని ట్రినిటీ లూథరన్ చర్చి, లార్డ్ గ్రేస్ మినిస్ట్రీస్ చర్చిల్లో అదివారం ప్రార్థనల్లో బండి రమేష్ పాల్గొన్నారు. అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని చెప్పారు. మల్కాజ్గిరి పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతను గెలిపించాలని కోరారు. పట్నం సునీత ఓ మహిళగా ఎంతో అనుభవజ్ఞురాలు నిబద్ధతతో రాజకీయాలు నిర్వహిస్తున్నారని, తప్పనిసరిగా ఆమెను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల మైఖేల్, జార్జ్ హెర్బర్ట్ కొడారి ఏసు పాదం, ప్రేమ మూర్తి, తిమోతి సునీత హెర్బట్, కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి ,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, రాజపుత్, శివ చౌదరి , తదితరులు పాల్గొన్నారు.

# భారీగా పెరిగిన విద్యుత్ వినియోగం

రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరిగినట్లు TSSPDCL వెల్లడించింది. విద్యుత్ సరఫరాలో అవాంతరాలు లేకుండా ఇంజినీర్లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించింది. HYDలో ఈనెల 3న అత్యధికంగా 89.71 మిలియన్ యూనిట్ల వినియోగం నమోదైందని, గతేడాది ఇదే రోజుతో పోలిస్తే ఇది 53.7% అధికమని తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 2న 228.50 మి.యూ. వినియోగం రికార్డయిందని, గత ఏడాది ఇదే రోజుతో పోలిస్తే ఇది 50.62% అదనమని పేర్కొంది.

# శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు



**వరంగల్ :** శ్రీ ఓరుగల్లు ఇలవేల్పు దైవం భద్రకాళి దేవాలయంలో ఈనెల 9 నుండి 20 వరకు శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని బ్రహ్మోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించిన ఆలయ ఈవో శేషు భారతి, ప్రధాన అర్చకులు శేషు, ఆలయ సిబ్బంది...

# వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని రెండు అసంబ్లీ సెగ్మెంట్ల ఇవియం ల రెండవ రాండమైజేషన్ : వరంగల్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

**సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సమక్షంలో పొలిటికల్ పార్టీలప్రతినిధుల అధ్వర్యంలో రెండవ ఇవియం రాండమైజేషన్**





**వరంగల్, 5 మే 2024:** వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని రెండు అసంబ్లీ సెగ్మెంట్ల ఇవియం ల రెండవ రాండమైజేషన్ పూర్తి చేసినట్లు వరంగల్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సాధారణ ఎన్నిల పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సమక్షంలో వివిధ పొలిటికల్ పార్టీల ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని మిగిలిన రెండు అసంబ్లీ సెగ్మెంట్ల ఇవియం ల రెండవ రాండమైజేషన్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని వరంగల్ పశ్చిమ, అసంబ్లీ సెగ్మెంట్ లో గల 244 పోలింగ్ బూత్ లకు 956 బ్యాలెట్ యూనిట్లు, 305 కంట్రోల్ యూనిట్లు, 357 వివి ప్యాట్ లను, పరకాల లోని 239 పోలింగ్ బూత్ లకు 936 బ్యాలెట్ యూనిట్లు, 298 కంట్రోల్ యూనిట్లు, 351 వివి ప్యాట్ లను, బియు లు, సియు లు 125 శాతం, వివి ప్యాట్లు 140 శాతం ఆన్లైన్ ద్వారా కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ శ్రీనివాస్, ఆర్డీఓలు సిదం దత్తు, వెంకన్న, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, పర్యవేక్షకులు విశ్వ నారాయణ, రాజకీయ పార్టీల ప్రతి నిధులు ఈ వి శ్రీనివాస్, అమరెందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు పెన్ బ్రోచర్ ఆవిష్కరణ



**ఖమ్మం జిల్లా న్యూస్**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీతో కలిసి పటేల్స్ ఎంటర్ ప్రెన్యూర్స్ నెట్ వర్క్ పెన్.బ్రోచర్ ను ఆవిష్కరించారు.ఖమ్మం బురహాన్ పురంలోని ఎంపీ రవిచంద్ర క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం ఈ బ్రోచర్ ఆవిష్కరణ జరిగింది.పటేల్స్ ఎంటర్ ప్రెన్యూర్స్ నెట్ వర్క్ ఆధ్వర్యంలో హెూం,లైఫ్ స్టైల్,ఫేషన్ ట్రేడ్ ఫేర్ ఈనెల 25,26వతేదీలలో హైదరాబాద్ బోయినపల్లిలోని రాజరాజేశ్వరీ కన్వెన్షన్ హాలులో జరుగుతుంది.ఆ రెండు రోజులలో ఉదయం 11గంటల నుంచి రాత్రి 8గంటల వరకు జరిగే ఈ ప్రదర్శనను ఉచితంగా సందర్శించవచ్చు.ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మీసాల సందీప్ కుమార్,గొట్టం శ్రీనివాసరావు,గుండ్లపల్లి శేషగిరిరావు,తోట రామారావు,బొక్కా సత్యనారాయణ,నానబాల హరీష్,వెంపటి ఉపేందర్,కార్తీక్,గొట్టం ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొక్కా సత్యనారాయణ ఎంపీ రవిచంద్ర సేవాతత్పరతను ప్రస్తుతిస్తూ తాను రాసిన కవితను వినిపించారు.ఎంపీ వద్దిరాజును పెన్ సభ్యులు,బొక్కా సత్యనారాయణలు శాలువాలతో సత్కరించారు.

## వరంగల్ తూర్పు బి.ఆర్.ఎస్ ముఖ్య నాయకులతో మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ సమావేశం



**వరంగల్ అర్బన్ న్యూస్** 42 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇంచార్జ్ కొంతం తార మోహన్ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. బి.ఆర్.ఎస్ ముఖ్య నాయకులు నాయకురాలు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ తీర్థం

### బీఆర్ఎస్ నాయకులు మోదు రామకృష్ణ



**జూలూరుపాడు మే,05:**
వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం జూలూరుపాడు పంచాయతి దళిత కాలనీ నుంచి బీ ఆర్ఎస్ పార్టీకి చెందిన 60 కుటుంబాలు మోదుగు రామకృష్ణ ఆధ్వర్యంలో లేళ్ళ వెంకట్ రెడ్డి సమక్షంలో,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ అధ్యక్షతన కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా మోదుగు రామకృష్ణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన 6 గ్యారంటీలు, ఇంకా సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై
బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. పార్టీలో చేరిన వారు మాజీ మండల ఉపాధ్యక్షుడు మోదుగు రామకృష్ణ, మంద నరసింహారావు, సంతాపురపు పేరయ్య, మోదుగు మణికుమార్, ఎలుక పల్లి నరేష్, పోతురాజు ఆనందరావు, నారపోగు చిన్న నరసింహారావు, మంద కృష్ణయ్య, కంచపోగు నాగరాజు, కనకపుడి నరసింహారావు, నారపోగు కృష్ణ, మంద పెద్ద నరసింహారావు, మోదుగు కమలమ్మ, మంద సోవమ్మ, నన్నేపోగు జార్జి, పోతురాజు నరసింహారావు, తత్తరముడి దుర్గాప్రసాద్, సంతాపురపు ప్రవీణ్, గోలి ప్రవీణ్, మంద మహేష్, గార్లపాటి గణేష్, కంచ పోగు గోపి, సురేష్, కృష్ణయ్య, మోదుగు శ్రీకాంత్, ఎలుక పల్లి ఏసు మని, కనకపుడి దుర్గ, వీణ, పూజ, తదితరులు ఉన్నారు.

## లేళ్ల వెంకటరెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ నుండి 60 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం



**జూలూరుపాడు మే,05:** వైరా నియోజవర్గం జూలూరుపాడు మండల కేంద్రంలో బీ ఆర్ఎస్ పార్టీ నుండి 60 కుటుంబాలు మోదుగు రామకృష్ణ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి వారిని కాంగ్రెస్ పార్టీలోకి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దుద్దుకురి మధుసూదన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్,, జూలూరుపాడు మండల నాయకులు నున్న రంగారావు, వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు,నర్వినేని పుల్లారావు, కిరణ్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**- సబ్బండ వర్గాల ప్రజల కాంగ్రెస్ పార్టీకే మద్దతు తెలుపుతున్నారు...**
**- కడియం కావ్య గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..**
**- బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల నుండి సుమారు 300 మందికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు**



**వరంగల్ న్యూస్ :**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ మరియు సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఐలమ్మనగర్, సుందరయ్య నగర్, , ఎన్టీఆర్ నగర్ గ్రామాల నుంచి బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 300 మంది నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు యువకులకు కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు కే నాగరాజు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించినారు. విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పాత కొత్త అనే విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరు కష్టపడి మన అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరినారు.అలాగే కాంగ్రెస్ పార్టీ రైతాంగం సంక్షేమానికి పని చేస్తుందని అన్నారు. పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, మహిళ నాయకులు, యూత్ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గెలుపు ఖాయం

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు



**జూలూరుపాడు మే,05:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేస్తామన్న ఆరు హామీలు ఆటకెక్కామని, వంద రోజుల్లో అమలు చేస్తామన్న గ్యారెంటీలు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఒక్కటి కూడా సాధ్యం కాలేకపోయిందని కాంగ్రెస్ పార్టీనీ బొంద పెట్టాడానికి ప్రజలు సిద్ధమవుతున్నారని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు ఆదివారం ఒక ప్రకటన తెలిపారు.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వంద రోజులలో ఆరు గ్యారెంటీ పథకాలు అమలు పరుస్తామని, చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి అన్న హామీలు అమలు పరచకపోవడంతో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై విపరీతమైన వ్యతిరేకత పెరిగిందని విమర్శించారు. అమలుపరచలేని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అని విమర్శించారు. ప్రజలు ప్రస్తుతం కాంగ్రెస్ చెప్పే మాటలు నమ్మే దోరణిలో తెలంగాణ ప్రజలు లేరని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికలో ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అత్యధిక పార్లమెంట్ స్థానాలు బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ఆశాభవం వ్యక్తం చేశారు. ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఇందుకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సైనికులవలె పని చేయాలని పిలుపునిచ్చారు.

## మాజీ బీ ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు బిక్కుమల సుధాకర్

### త్వరలో కాంగ్రెస్ గూటికి



**ములకలపల్లి మే 5 :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలబి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బిక్కుమల్ల సుధాకర్ రాజీనామా చేసిన సంగతి తెలిసినదే త్వరలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొని అన్నారు .అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం అగ్ర నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం తన అనుచరులతో పుచ్చుకుంటున్న విశ్వన్య సమాచారం దీన్నిబట్టి బీ క్కుమల సుధాకర్ తెలంగాణ ఉద్యమాలలో ప్రధాన పాత్ర పోషించి ఉద్యమ టైం లో కేసులు కూడా తనపై ఉన్నాయని సమాచారం అయితే ప్రధానంగా చాలామంది తన అనుచరులతో ములకలపల్లి లో కారు కారు ఖాళీ అవుతున్నట్టు ఎన్నికలవేళ బి.ఆర్.ఎస్ కు గట్టిదెబ్బ ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. అందరినీ చిరునవ్వుతో పలకరిస్తూ ఏ పార్టీలో ఉన్న ఒక గుర్తింపు తెచ్చుకున్న అందరి మనసులు అర్థం చేసుకునే గల వ్యక్తి వయసుతో నిమిత్తం లేకుండా అందరినీ పలకరిస్తూ అందరితో మంచి కలయికతో ఉంటూ ముందుకు సాగుతున్న బిక్కు మల్ల సుధాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరితే అందరితోను కలుపుకొని పోతూ ముందుకు సాగటానికి సిద్ధమైన బిక్కు మల్ల సుధాకర్ తెలిపారు . దీన్నిబట్టి రాబోయే లోకల్ బాడీ ఎన్నికలలో బీ ఆర్ఎస్ కు అత్యంత ప్రాధాన్యత అనేది ఉండదని విశ్వనీయ సమాచారం తెలుస్తున్నది. ఎన్నికలవేళ బి ఆర్ఎస్ నాయకులను ఎక్కువగా ప్రాధ్యాన్యత గుర్తింపు లేదని అందుకే మా అనుచరులతో కాంగ్రెస్ గూటికి త్వరలో చేరపోతున్నామని చెప్పారు.

## గాలి దుమ్ము కు లేచిపోయిన ఇండ్లను పరిశీలించి ఆర్థిక సహాయం అందజేత

**బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు వగ్గేల పూజ అన్నపురెడ్డిపల్లి మండలం లో పర్యటన**





**అన్నపురెడ్డిపల్లి మే 5 //** అన్నపరెడ్డిపల్లి మండలం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ మహిళా నాయకురాలు వగ్గేల పూజ, ఆదివారం వేముల హరీష్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఒక్క సారిగా వచ్చిన ఈదుర గాలులతో కూడిన అకాల వర్షానికి లేచిపోయిన ఇండ్లను నష్టపోయిన మామిడి వరి పంటలను పరిశీలించటం జరిగింది. అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోగల రాంనగర్ (బూరుగ్గూడెం) గ్రామంలో శనివారం వచ్చిన అకాల వర్షం గాలి ధాటికి గ్రామానికి చెందిన నిరుపేద షేక్ ఆరిఫ్ కుటుంబం, ఇల్లు పూర్తిగా ధ్వంసం అయి ఉండటానికి ఇల్లు లేకపోవటం, గత నెల తొమ్మిదవ తేదీన తండ్రి మరణించి దుఃఖంలో ఉండటంతో వారి కుటుంబాన్ని పరామర్శించి తక్షణం ఇంటి పునర్నిర్మాణానికి స్థానిక నాయకుల చేతుల మీదగా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని ధైర్యంగా ఉండాలి అని ఇంటి నిర్మాణం పూర్తి అయ్యే వరకు అన్నీ విధాల అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి కిరణ్ , భేతి శివ, షేక్ సుభాని, వద్ది నవీన్, నాగుల్ మీరా, బోయినపల్లి అనిల్, జహీర్, ఆషు, షేక్ కాజా, రబ్బానీ, నభి, అస్లాం ,సుభాని, నజహర్, అక్రమ్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు

### "కారు" దిగి "చెయ్యి" అందుకుంటున్న నాయకులు కార్యకర్తలు





**జమ్మికుంట ప్రతినిధి (ఏప్రిల్ 3)** హుజురాబాద్ నియోజక వర్గంలో భారీ ఎత్తున టిఆర్ ఎస్ కార్యకర్తలు నాయకులు కారు దిగి చెయ్యిని అందుకు ంటున్నారు. ఆదివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల కొత్తపల్లి అంబేద్కర్ కాలనీ నుండి సుమారు 200 మంది కార్యకర్తలు నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం తథ్యం అని నమ్మిన ప్రజలు రాష్ట్రం అభివృద్ధి చెందాలని దానితోపాటు హుజరాబాద్ నియోజకవర్గం కూడా అభివృద్ధి చెందాలంటే తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అని నిర్ణయించుకున్న కార్యకర్తలు ప్రజలు నాయకులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారు. మరోపక్క మరో పక్క రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా తనదైన శైలిలో నియోజకవర్గంలో అన్ని తానై కార్యకర్తలను నాయకులను సమన్వయ పరుస్తూ పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ప్రణవ్ బాబు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకోవడం కనిపిస్తుంది. ఈ క్రమంలోనే జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ కుతాడి రాజయ్య ఆధ్వర్యంలో సుమారు 50 మంది నాయకులు కార్యకర్తలు ఆదివారం ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీకి అన్ని సామాజిక వర్గాల నుండి మద్దతు సంపూర్ణంగా లభిస్తుందని స్వచ్ఛందంగా బీసీలు, ఎస్సీలు ఎస్టీలు అందరు కూడా కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి సుముఖంగా ఉన్నారని కౌన్సిలర్ కుతాడి రాజయ్య నాయకులు బొడికల సమ్మయ్య అన్నారు. ఆదివారం హుజురాబాద్ ఎల్ఐసి బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ బోడికల సమ్మయ్య తన అనుచరులతో కలిసి ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యంగా మంచికి మారుపేరైన ప్రణవ బాబు సమక్షంలో పనిచేయడం సంతోషంగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కౌన్సిలర్లు పొన్నగంటి మల్లయ్య రావికంటి రాజకుమార్ తదితరులు ఉన్నారు. పార్టీలో చేరిన వారు బోడికల సమ్మయ్య పల్లపు పోశెట్టి బొడికల మల్లయ్య బోడికల రాజయ్య బోడికల నరేందర్ ప్రణయ్ వినయ్ యుగంధర్ విజయ్ సుమన్ శ్రీనివాస్ రాజు, రాజేష్ సాయి చిలుక చక్రి మల్లమ్మ ప్రసాదు శ్రీ కళ రాజబాబు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటికి విస్తృత స్థాయి ప్రచారం



**మే 5 వరంగల్ సిటీ** స్థానిక 32 వ డివిజన్ నందు డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్ పటేల్ గారి ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను ఇంటింటికి వివరిస్తూ వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గారికి తమ విలువైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# వెలిచాల రాజేంద్రరావును భారీ మెజారిటీతో గెలిపించండి



**జమ్మికుంట ప్రతినిధి (ఏప్రిల్ 3)**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావుకు మద్దతుగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే మడమ తిప్పదని కరీంనగర్ జిల్లా అభివృద్ధి చెందాలంటే విద్యావంతుడైన రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. 10 సంవత్సరాలుగా బిజెపి అధికారంలో ఉండి పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని బిఆర్ఎస్ బిజెపి రెండు పార్టీలు ఒకటే అని అన్నారు. బిజెపి మళ్లీఅధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కు ఎలాంటి రిజర్వేషన్ లేకుండా చేస్తారని అన్నారు. కరీంనగర్ జిల్లా అభివృద్ధి వెలిచాల రాజేందర్ రావు తోటే సాధ్యమని ఆయన భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపియాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శీలం సుమంత్, స్వప్న, పనికెల శ్రీకాంత్, దాసరి విష్ణు, , శీలం భరత్, తదితరులు పాల్గొన్నారు...

## వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కొరకు ఇంటింట ప్రచారం తంగేళ్ల దేవేందర్ బూత్ కన్వీనర్



**వరంగల్ తూర్పు న్యూస్** కొండా దంపతుల ఆదేశాల మేరకు ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ సంక్షేమాల పార్టీ. కాంగ్రెస్ ఇస్తున్న సంక్షేమాలు ప్రజలకు తెలియపరుస్తూ. కడియం కావ్య గారిని గెలిపించాలని 39 వ డివిజన్ 122వ బూతులో క్యాంపెనింగ్ జరిగినది ఈ కార్యక్రమంలో బూతు ఇంచార్జి తంగెళ్ల దేవేందర్ సిద్ధం రాము బోరిగం నర్సింగం తోట సంధ్య బోరిగం శారద బిళ్ళ కిరణ్మయి మేకల సబిత మేకల అనిల్ మరియు బూతు సభ్యులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ పార్లమెంట్ అభ్యర్థి డా, సుదీర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విస్తృతంగా ప్రచారం





**వరంగల్** : బి.ఆర్.ఎస్ పార్లమెంట్ అభ్యర్థి డా, సుదీర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విస్తృతంగా ప్రచారం ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఆదేశాల మేరకు 32వ డివిజన్ లోని వివిధ కాలనీ, బూత్ లలో బి.ఆర్.ఎస్ పార్లమెంట్ అభ్యర్థి డా, సుదీర్ కుమార్ కెసిఆర్ తలపెట్టిన సంక్షేమ పథకాలు గుర్తు చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించిన్న స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి. బి.ఆర్.ఎస్ నాయకురాలు తరాల రాజమణి. ఎరుకల కళావతి. నూనె విజయ. కడారి మనోహర. గుండమల్ల మౌనిక. నీలం రాజు. రేష మల్ల వినోద్ వంశీ. ఈశ్వరి. ప్రచారంలో పాల్గొన్నారు

## వాట్సాప్ గ్రూపులో మెసేజ్ చూసీ వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పి ఎ నరేష్

**ములకలపల్లి మే 05 :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం కరెంట్ ఏ ఈ తో మాట్లాడిన జారే ఆదినారాయణ పిఎ నరేష్ ఏఈ సమాధానం అకాల వర్షం గాలి దుమ్ము తోటి సుందరయ్య కాలనీలో త్రీఫేస్ కరెంట్ స్తంభాలు మీద పడిపోవటంతో స్తంభం విరిగిపోయినది.కావున ఆదివారం రోజు రిపేరు చేయడం జరుగుతున్నది ఈరోజు త్రీఫేస్ కరెంట్ వస్తుందని కరెంట్ ఏఈ కి చెప్పడం జరిగినది.

## తాండ్ర వినోద్ రావు ఓటు వేసి గెలిపించాలని ప్రచారంలో దూసుకుపోతున్న మారుడు కోడలు



**ములకలపల్లి మే 5** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంములకలపల్లి మండలం మూకమామిడి రంగాపురం సాయిరాంపురం గుట్టగూడెం మొగరాల గొప్పపంచాయతీ పరిధిలోని డోర్ టు డోర్ తిరిగి ప్రతి ఒక్కరికి మన ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి శ్రీ తాండ్ర వినోద్ రావు కి ఓటు వేయాలని ప్రచారం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో తాండ్ర వినోద రావు చిన్న కుమారుడు వినయ్ మరియు మేనకోడలు తాండ్ర అనిత మండల అధ్యక్షులు అనుమల శ్రీనివాసులు మండల ప్రధాన కార్యదర్శి శరవపాటి సీతారాములు అత్యం సాయి పైడిమర్రి సాయి శనగవరపు రాము గూగుల్ శంకర్ గొడ్ల రాజు జలగం హేమంతు మరియు పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విస్తృతంగా ప్రచారం





**వరంగల్ :** వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విస్తృతంగా ప్రచారం ప్రచారంలో భాగంగా 39వ డివిజన్ లోని ప్రతి గల్లీ గడప గడపకు ప్రచారం వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించిన్న స్థానిక కాంగ్రెస్ నాయకులు నాయకురాలు కార్యకర్తలు ప్రచారంలో నాగపురి నాగరాజు. సుంకరి సంజీవ్. జడ్చర్ల ప్రవళిక. మంతెన శోభ. కూరపాటి శ్యామల. బిట్ల క్రాంతి. లావణ్య పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొన్నారు

## యార్లగడ్డ భాస్కర్ రావు మృతి సిపిఐ కి తీరని లోటు : సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్



**ములకలపల్లి మే 05 :**
జిల్లా కార్యవర్గ సభ్యులు దమ్మపేట సిపిఐ ఉద్యమ నిర్మాత స్వర్గీయ కామ్రేడ్ యార్లగడ్డ భాస్కర్ రావు సంతాప సభ ములకలపల్లి లో ఏఐటీయూసీ కార్యాలయం లో ఎంపీటీసీ కొర్రీ భద్రం అధ్యక్షతన జరిగిన సభ లో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ మాట్లాడుతూ భాస్కర్ రావు సిపిఐ పార్టీ లో చిన్న తనం నుండే ఎర్ర జెండా ఎత్తుకున్నారు అని పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించి పార్టీ శాఖలు , గ్రామాలు , సభ్యులు పెంచేఅందుకు కృషి చేశారు అని ఎంతో మంది కి ఇండ్ల స్థలాలు , భూములు పోరాటాలు ద్వారా అందించిన నాయకుడు అని కొనియాడారు , భాస్కర రావు అకాల మరణం సిపిఐ కి తీవ్ర నష్టం అని సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ కుటుంబానికి అండ దండలు ఇస్తుంది అని భాస్కర్ రావు ప్రతి పేద వాడి హృదయాల్లో చీర స్థాయి గా ఉంటారు అని అన్నారు , ఈ సమావేశం లో సిపిఐ మండల కార్యదర్శి ఎండి యూసుఫ్ , ఎంపీటీసీ కొర్రీ భద్రం , %ంఎ% జబ్బార్ , బానోత్ హర్యా , వీరు నాయక్ , పూనెం రాంచందర్ , ముల్లంగి వీర్ భద్ర రెడ్డి ,అనుముల సాయి ,గంట శాల సంతోష్ , సడియం నాగరాజు , పాయం బాబురావు , కట్టం నగేష్ , కృష్ణ , తదితరులు పాల్గొన్నారు ,

## దశదినకర్మలో పాల్గొన్న ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్



**ములకలపల్లి మే 05 :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంములకలపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు పుష్పాల చందర్రావు గారి మాతృమూర్తి పుష్పాల ఇందిరమ్మ గారి దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించిన ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్
ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సొసైటీ అధ్యక్షులు కరుటూరి కృష్ణ, ఎంపీటీసీ శనగపటి మెహర, శనగపటి సితారములు,శనగపటి రవి, తిరుపతి రెడ్డి, నూపా భాస్కర్, తాండ్ర రాంబాబు,బండి కొమరయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యాక్షుడు పాలకుర్తి సుమిత్, కటికనేని ఆదిత్య, విలేకరి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...

## వరంగల్ ఎంపీ కడియం కావ్య గెలుపుకై విస్తృత ప్రచారం



**5,మే,2024 వరంగల్ న్యూస్:** వర్ధన్నపేట నియోజకవర్గ 14వ డివిజన్ నగర్ గ్రామంలో ఆదివారం రోజున వర్ధన్నపేట శాసనసభ సభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి లికడియం కావ్య చేతి గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, %ూ=% నగర్ గ్రామం 119, బూతులో విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. ప్రచార సందర్భంలో నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లకొండ చందు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడగానే ప్రజలలో కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకం పెరిగింది. టిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిని ప్రజలు గమనించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని తెలిపారు. అదేవిధంగా పోరండ్ల బిక్షపతి మాట్లాడుతూ మీ ఓటు ఒక ఆయుధం మీరు ఉత్సాహంతో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య హస్తం గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రి చేయాలని దేశంలో ఉన్న ప్రతి ఒక్క పౌరులు కోరుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ అమరాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి గూడూరు కృష్ణ, కమిటీ సభ్యులు %వీణ% ఇసబ్, పోరాడ్ల బిక్షపతి,సింగారం కిరణ్, ఓదెల్ల వీరన్న, నాన్న కుమారస్వామి, %వీణ% యాసిన్, కుసుమ కర్ణాకర్, బూత్ ఇంచార్జ్ తాళ్లపెల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో తప్పిన పెను ప్రమాదం

### చింత చెట్టు కూలి మూడు వాహనాలు ధ్వంసం





**రాజన్న జిల్లా న్యూస్** : వేములవాడ రాజన్న దర్శనానికి వెళ్లే వీఐపీ రోడ్డు దారిలో పార్వతీపురం ధర్మశాలల వెనక భాగంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న చింత చెట్టు కింద భాగం పుచ్చిపోయి ఒక్కసారిగా ఆదివారం మధ్యాహ్నం కుప్పకూలింది.. దాని కింద నీడ కోసం పార్కు చేసిన రెండు వాహనాలు అదే దారిలో వెళ్తున్న పోలీస్ డిపార్ట్మెంట్ కు చెందిన డాగ్ స్క్వాడ్ వాహనం మొత్తం మూడు వాహనాలు ధ్వంసం అయినాయి . ఇందులో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఏమి కాకపోవడంతో అందరూ ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.

## వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపే లక్ష్యంగా





**మే 5 వరంగల్ పార్లమెంట్** అభ్యర్థి కడియం కావ్య వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించాలని చిన్న పెండ్యాల గ్రామంలోని సీఏను ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన మండల పార్టీ అధ్యక్షులు సురేష్ మాజీ సర్పంచ్ తాళ్లపల్లి చిల్పూర్ దేవస్థానం చైర్మన్ యాది రెడ్డి సమ్మయ్య మరియు తాళ్లపల్లి శివకుమార్ గడ్డమీది వెంకన్న బుచ్చి కొమురయ్య తాళ్లపల్లి బిక్షపతి సోషల్ మీడియా మండల ఇన్చార్జి విజయ్ ఇల్లందుల హరిబాబు గ్రామ శాఖ అధ్యక్షులు యాదగిరి ఇల్లందుల అనిల్ ఇల్లందుల రాజు సంజు బన్నీ తదితర నాయకులు పాల్గొన్నారు

### దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ దంపతుల ఆదేశానుసారంకాంగ్రెస్ పార్టీఎంపీ అభ్యర్థి శ్రీ కడియం కావ్య గారి గెలుపు కోరుతూ ఇంటింటికి తిరిగి ప్రచారం మాజీ కార్పొరేటర్ మేడిది రజిత మధుసూదన్



**వరంగల్ అర్బన్ న్యూస్** 39 వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీఎంపీ అభ్యర్థి శ్రీ కడియం కావ్య గారి గెలుపు కోరుతూ ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు షేర్ల కిషోర్. బాసాని శ్రీనివాస్. పూజారి సత్యనారాయణ. పార్వతి కృష్ణంరాజు. ఆకుల నరేష్. తోట కరుణాకర్. షేర్ల భరత్. మేడిది సంపత్. కంచి మనోహ.ర్ ఎండి యాకూబ్. మార్తా శ్యామ్. గడ్డల సుగుణ. ధనలక్ష్మి. కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రచారంలో పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ గడప గడపకు ప్రచారం



**ముధోల్. మే.5.**
ఆదివారం ముధోల్ మండల కేంద్రంలో బిజెపికి ఓటు వేయాలని గడపగడపకు భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు గడప గడపకు ప్రచారం చేశారు ముందుగా మండల కేంద్రంలోని పశుపతి నాథ్ శివాలయంలో శివునికి పూజలు చేసి ముధోల్ లోని మహాలక్ష్మి గల్లీలో



గడప గడపకు భారతీయ జనతా పార్టీ ఈ 10 సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి పనులు గురించి వివరంగా వివరించి బీజేపీ గెలుపుకు అందరూ సహకారం అందించాలని మీ అమూల్యమైన ఓటు ను బీజేపీ కి వేసి దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని వివరించారు.అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోయింది అని ఇచ్చిన హామీలు నెరవేర్చని వారు ప్రజల్లోకి వెళ్లి ఎలా ఓట్లు అడుగుతారు అని ఆరు నెలలు గడిచిన ఇప్పటికీ ఇంటింట ఉచిత విద్యుత్ అని ప్రజలను మభ్యపెడుతున్నారు తప్ప ఉచిత కరెంట్ ఇచ్చిన దాకాలే లేవు తెల్ల రేషన్ కార్డు ఉన్న వాళ్ళందరికీ ఉచిత విద్యుత్ అని చెప్పి ప్రజలను జిరాక్స్ పేపర్లతో ఆఫీసుల చుట్టూ తిప్పుకొంటున్నారు అని,పంట రుణమాఫీ అని,చెప్పి ఇప్పటికి రుణమాఫీ చేయలేదని తెలియచేసారు. ఇట్టి కార్యక్రమంలో ముధోల్ బీజేపీ మండల అధ్యక్షులు కోరి.పోతన్న, తాటివార్.రమేష్,సుదర్శన్ సర్,మోహన్,శీను,దశరథ్,బిజెపి కార్యకర్తలు పెద్దమొత్తంలో పాల్గొన్నారు.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com